
ప్రజాశక్తి
శనివారం 22 నవంబర్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





ట్రాలీ ఆటో స్టాండ్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-నెల్లూరు: స్థానిక 36వ డివిజన్ పరిధిలోని టిటిడి కళ్యాణమండపం సమీపంలోని ట్రాలీ ఆటో స్టాండ్ నూతన కమిటీ ఎన్నికైంది. ట్రాలీ ఆటో స్టాండ్ యూనియన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు ఎస్.మాలకొండయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఆటో యూనియన్ నాయకులు కె.సురేష్ మాట్లాడుతూ విశాఖపట్నంలో నిర్వహించనున్న 18వ సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం నూతన కమిటీని ప్రకటించారు. నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా జి.రాంబాబు, ఎండి.గయాజ్ అహ్మద్,ఉపాధ్యక్షులుగా పి.అప్పన్న, కోశాధికారిగా ఎస్‌కె షఫీ, కమిటీ సభ్యులుగా రాజామోహన్‌రెడ్డి, జోగారావు, జి.రాజు, సత్యనారాయణ, గౌరవాధ్యక్షులుగా అప్పలనాయుడులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రూరల్ కమిటీ నాయకులు కె.పెంచలనర్సయ్య, పలువురు నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



ఎన్నికైన సభ్యులు

మైనింగ్‌లో “తమ్ముళ్ల” మనీ రగడ..!

- దేవాలయ భూములకు ఎసరు
- మూడు అనుమతులు..30 కేంద్రాల్లో తరలింపు
- అక్రమార్కులకు ఎంఎల్ఏ హెచ్చరిక
- రాష్ట్ర ప్రభుత్వంపై నిందలు

“తెలుగుదేశం పార్టీ నేతలు, స్థానిక ఎంఎల్ఏ మధ్య అక్రమ మైనింగ్ చిచ్చుపెట్టింది...అడ్డూ అదుపు లేకుండా..అక్రమంగా ప్రభుత్వ, దేవాలయ భూముల్లోనూ మైనింగ్ మాఫియా తవ్వకాలు సాగిస్తుంది...ఇదే ఎవరో చెప్పింది కాదు... స్వయంగా వెంకటగిరి ఎంఎల్ఏ కురుగుండ్ల రామకృష్ణ కుండబద్దలు కొట్టారు....ఏడాదిన్నర నుంచి గుట్టుచప్పుడు కాకుండా సాగుతోన్న అవినీతి, అక్రమాలపై ఒక్కసారిగా ఎంఎల్ఏ ఎందుకు రచ్చకెక్కారనే అనుమానాలు కలుగుతున్నాయి.. తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాలతో, నెల్లూరు నగరానికి చెందిన పార్టీ నేత కనుసైగల్లో మైనింగ్ అక్రమ తవ్వకాలు, తరలింపు సాగిపోతోందని తెలుస్తోంది..ప్రభుత్వ అనుమతులు లేకుండా.. పన్నులు చెల్లించకుండా కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారని, అందులో రాష్ట్ర కేంద్రానికి ముడుపులు అందుతున్నాయనే విమర్శలు జరుగుతున్నాయి..గత ప్రభుత్వానికి మించి తెల్లరాయిని దోచుకోవడానికి అధికార పార్టీనేతలు, ప్రజా ప్రతినిధులు రాబందువుల్లా మారుతున్నారు.. సైదాపురం తెల్లరాయిని అడ్డూ అదుపు లేకుండా కొల్లగొడుతున్నారు.. సైదాపురంకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారపార్టీ రగిలి పోతుంది.. “ మా ప్రాంతంలో మీ పెత్తనం ఏమిటి” అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..



సైదాపురంలో అక్రమ మైనింగ్ జరుగుతోన్న దృశ్యం



అధికారులతో మాట్లాడుతున్న ఎంఎల్ఏ కురుగుండ్ల

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

సైదాపురంలో మైనింగ్ అక్రమాలు, అడ్డూ అదుపు లేదు.. ఎవరు చెప్పినా.. ఏం చేసినా జరిగేదే జరిగిపోతూనే ఉంది... వైసిపి ప్రజా ప్రతినిధులు, నేతలకు మంచి టిడిపి ప్రజా ప్రతినిధులు, నేతలు తయారయ్యారని ఆ ప్రాంత ప్రజలు గగ్గోలు పెడుతున్నారు... సైదాపురం ఒకప్పుడు మైకాకు ప్రసిద్ధి...ఇప్పుడు తెల్లరాయితో మూడు సంవత్సరాల నుంచి ఒక వెలుగు వెలుగుతోంది. గత ప్రభుత్వం భారీగానే వైసిపి నేతలు నొక్కేశారు. తామేమి తక్కువా అంటూ టిడిపి నేతలు మరింతగా రెచ్చిపోతున్నారు. ఎన్నో ఏళ్ల నుంచి ఇక్కడ గనులున్నప్పటికీ 2022 సమయంలో ఒక్కసారిగా తెల్లరాయి బంగారంగా మారింది. టన్ను రెండు,మూడుల నుంచి ఏకంగా రూ.20 నుంచి రూ.30 వేలకు చేరింది. అప్పటి వైసిపి ప్రభుత్వంలోని పెద్దలు సిఎం కార్యాలయం వేదికగా అవినీతికి తెరతీశారు. రెవెన్యూ, మైనింగ్, పోలీసులను చేతిలో పెట్టుకొని సైదాపురం నుండి చైనాకు భారీగా తెల్లరాయి అమ్ముకున్నారు. సిఎం కార్యాలయం, మంత్రులు, ఎంఎల్ఏలు, నేతలు కలిసి అందినకాడకు దోచుకున్నారు. ఏడాది కాలంలో సుమారు రూ.5 వేల కోట్ల వరకు తరలిపోయిందనే ప్రచారం జరిగింది. వైసిపి ప్రజాప్రతినిధులు, నేతలు కలిసి పంచుకున్నారని పెద్ద ఎత్తున విమర్శలొచ్చాయి. అప్పుడు మైనింగ్ లీజ్ దారులను బెదిరించి తరిమేశారు. ప్రభుత్వ, ప్రయివేటు, పట్టా, భూమి ఎక్కడ కనిపిస్తే అక్కడ తవ్వకాలు చేశారు. పంపకాల వద్ద వైసిపి నేతల మధ్య రగడ సాగింది. ఎన్నికలకు ఆర్నెల్ల ముందు 'ప్రజాశక్తి'తోపాటు అనేక పత్రికలు ఇక్కడ అవినీతిని వెలికి తీశాయి. రాష్ట్రమంతా చర్చసాగింది. ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లు సైదాపురం మైనింగ్ అవినీతి అంతు తెలుస్తామని చెప్పారు..

ప్రభుత్వ, దేవుడు భూములూ వదలడం లేదు...!

సైదాపురం మైనింగ్‌లో విషయంలో ప్రభుత్వం సీనియర్‌గా ఉండడం లేదు. లీజు దారులకు న్యాయం చేయలేదని ఆపార్టీ సానుభూతి పరులు విమర్శి స్తున్నారు. 19 నెలల గడుస్తున్నా సైదాపురం మైనింగ్ విషయంలో ప్రభుత్వం మౌనం ఎందుకో ఎవరికీ అంతుపట్టం లేదు. ప్రభుత్వ పెద్దలపై అనేక విమర్శలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ తీరు అనుమాలకు తావిస్తోంది. నెల్లూరుకు చెందిన అధికారపార్టీ నేతల పాత్రపైనా విమర్శలున్నాయి. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆయన అనుచరులపై విమర్శల నేపథ్యంలో ఆయన పరిశ్రమ పెట్టడం లేదని ప్రకటించారు. ఇకనైనా తమ మైన్స్ తమకు దక్కుతాయని భావించిన లీజుదారులకు ఇప్పటికీ నిరాశే మిగిలింది. సైదాపురంలో 100 మైన్లు వరకు ఉండగా, ప్రస్తుతం 40 వరకు జరుగుతున్నాయని సమాచారం. ప్రస్తుతం మూడు మైన్‌లకు అనుమతి ఉందని తెలుస్తుం డగా, అనధికారికంగా 15 మైన్లు జరుగుతున్నట్లు సమాచారం. తవ్వకాలు చేసుకోడానికి, చైనాకు తరలించడానికి అతికొద్ది కంపెనీలకు మాత్రమే అనుమతి ఉందని , అధికారపార్టీ నేతల జోక్యంతో పెద్ద ఎత్తున తవ్వకాలు జరగడంతో పాటు, చైనాకు రోజు టిప్పర్లు తరలిపోతున్నాయని తెలుస్తోంది. శిద్దలయ్య దేవాలయం వెను క ఉన్న దేవుని భూముల్లోనూ, ప్రభుత్వ, పట్టా భూముల్లోనూ తవ్వకాలు జరుగుతున్నట్లు సమాచారం. పోలీసు, రెవెన్యూ, మైనింగ్ ఏ ఒక్క అధికారి ఇటు వైపు కన్నెత్తి చూడడం లేదు. అధికారపార్టీ నేతల బెదిరింపులే ఇందుకు కారణంగా తెలుస్తోంది. వైసిపి, టిడిపి నేతలు ఇద్దరూ కలిసి మైనింగ్ చేసుకుంటున్నారనే ప్రచారం ఉంది. స్థానిక ప్రజా ప్రతినిధులు టన్నుకు రూ.3 వేలు చెల్లిస్తుండగా, ఇటీవల దీనిని నిలిపే వేయడంతో టిడిపి నేతల మధ్యే మనీ రగడ ముదిరిందని తెలుస్తోంది. ఇక్కడ అంత జరుగుతున్నా మైనింగ్ అధికారులు ఇప్పటి వరకు నోరు మెదపడం లేదు. ఎన్ని మైన్లుకు అనుమతులున్నాయో చెప్పడం లేదు. పోలీసుల, రవాణా శాఖ, రెవెన్యూ అధికారులు కన్నెత్తి చూడడం లేదు. ఈ పరిణాలు టిడిపి నాయకత్వానికి, రాష్ట్ర టిడిపి నేతలకు అవినీతి మరకలు అంటుతున్నాయి..

దేవుని భూములు వదలడం లేదు

ఎంఎల్ఏ కురుగుండ్ల ఆగ్రహం

సైదాపురంలో మైనింగ్ మాఫియా దేవుని భూములు వదలడం లేదని అనుమతులు లేకుండా అక్రమంగా మైనింగ్ చేస్తున్నారని వెంకటగిరి ఎంఎల్ఏ కురుగుండ్ల రామకృష్ణ విమర్శిస్తున్నారు. ఆయన ఇటీవల మీడియాతో ఈ విషయాలు మాట్లాడారు. అనుమతులు లేకుండా విచ్చలవిడిగా మైనింగ్ చేస్తున్నారని, ఎవరినీ వదలమని చెప్పారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లి అవినీతిని బయటపెడతామని హెచ్చరిం చారు. ప్రభుత్వానికి, పార్టీకి కొందరి వల్ల చెడ్డపేరు వస్తుందని, మూడు కంపెనీల పేర్లు ప్రస్తా విస్తున్నారు. అధికారపార్టీ ఎంఎల్ఏనే ప్రభు త్వంలో జరుగుతోన్న అవినీతిని బయట ెట్టడంతో సైదాపురంలో ఏం జరుగుతుందో తెలుస్తోందనే అనుమానాలు బలపడుతున్నాయి.

పారదర్శకంగా ఓటర్ల జాబితా నవీకరణ

ప్రజాశక్తి-నెల్లూరు: ఓటర్ల జాబితా నవీకరణ పారదర్శకంగా నిర్వహణగా కొనసాగిస్తుందని కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. శుక్రవారం కలెక్టర్ చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2002 నుంచి 2005 మధ్యలో నమోదైన ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ కూడా చేపట్టినట్లు చెప్పారు. పెండింగ్‌లోని ఫారం 6 లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఫారం 6 లను సంపూర్ణంగా పూర్తిచేసే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు నూతన ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. ఫారం 7, 8 పై ప్రత్యేక దృష్టి పెట్టి నమోదు చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ప్రధాన లక్ష్యమన్నారు. కలెక్టర్, ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండేలా ఓటర్ల జాబితా



మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

నవీకరణ ప్రక్రియ చేపడుతున్నట్లు చెప్పారు. ఇందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులందరూ సహకరించాలని కోరారు. అదేవిధంగా రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఏజెంట్లను నియమించి చూకో వాలని సూచించారు. త్వరలోనే రాజకీయ పార్టీల ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. సమావేశంలో డిఆర్ఒ విజయ్ కుమార్, టిడిపి రూపేష్ శ్రీనివాస్, వైసిపి వెంకట శేషయ్య, బీఎస్పీ - శ్రీరామ్, కాంగ్రెస్, బాలసుధాకర్ హాజరయ్యారు.

కార్మికుల నిరసనకు ఐద్వా సంఘీభావం

ప్రజాశక్తి-నెల్లూరు: నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట గత కొన్ని రోజుల నుంచి తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మికులు చేస్తున్న నిరసన ధర్నా కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నగర, రూరల్ కమిటీలు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశాయి. శుక్రవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న శిబిరం వద్దకు ఐద్వా నాయకులు చేరుకొని ధర్నాలో పాల్గొని కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి గడిచిన 17 రోజుల నుంచి ఆందోళన చేస్తుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తానీ, నగర కార్యదర్శి కత్తి పద్మ, నగర ,రూరల్ అధ్యక్షులు ఎస్ వి సుబ్బమ్మ,శంషాద్, నాయకులు అరిగెల రమమ్మ,వరలక్ష్మి లు మాట్లాడారు. నగర



శిబిరంలో నినాదాలు చేస్తున్న కార్మికులు

పాలక సంస్థ నిరంతరం సేవలు అందిస్తున్న మున్సిపల్ కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. తక్షణమే వారి న్యాయమైన సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని కార్మికుల అడుగుతున్న న్యాయమైన సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సంపూర్ణమ్మ, మస్తానమ్మ, పద్మమ్మ, కొండమ్మ, కామాక్షమ్మ పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు రూ.2.96 లక్షల ఫీజు ప్రశాంతిరెడ్డి జన్మదిన కానుక


ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి: కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కోవూరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అండగా కోడూరు కమలాకర్ రెడ్డి ముందుకు వచ్చారు. నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్ లోని ఆయన నివాసంలో నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో 10 తరగతి చదివే విద్యార్థినీ విద్యార్థుల పరీక్ష ఫీజులకు సంబంధించి రూ.2 లక్షల 96 వేల రూపాయలు ఆయన మండల విద్యాశాఖ అధికారులకు అంద జేశారు. ఈ సందర్భంగా కోడూరు కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం మల్లన్నకు బంగారు రథ బహూకరణ, శ్రీ షిరిడి సాయిబాబా వారి పాదుకలను జిల్లా ప్రజల సందర్శనకు తీసుకు రావడం, లక్ష



దీపోత్సవ నిర్వహణ లాంటి వేమిరెడ్డి దంపతుల ఆధ్యాత్మిక సేవలను కొనియాడారు. ఆస్తి అంతస్తుల కన్నా చదువే ముఖ్యమన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఆమె జన్మదినం సందర్భంగా 10 తరగతి చదివే విద్యార్థుల ఫీజులు చెల్లించే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. విపిఆర్ విద్య పేరుతో ఎంతోమందికి విద్యాదానం చేస్తున్న ఆమె సేవా కార్యక్రమాల స్ఫూర్తిగా విపిఆర్ అభిమానుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. 10 వ తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లింపు పెద్ద మొత్తం కానప్పటికీ వేమిరెడ్డి దంపతుల సేవా కార్యక్రమాలలో తాము భాగస్వాములు ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని తలపెట్టామన్నారు.కష్టపడి చదివి 10 వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కలను సాకారం చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, కోవూరు, ఇందుకూరుపేట, కొడవలూరు, విడవలూరు, బుచ్చిరెడ్డి పాళెం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, నాప వెంకటేశ్వర్లు నాయుడు, ఏటూరి శ్రీహరి రెడ్డి, గుత్తా శ్రీనివాసరావు, చేనేత సంఘ రాష్ట్ర నాయకులు కె వి శేషయ్య, టిడిపి నాయకులు ఇంతా మల్లారెడ్డి, మోర్ల మురళి పాల్గొన్నారు.

వినియోగదారులకు మెరుగైన విద్యుత్

ప్రజాశక్తి-నెల్లూరు: వినియోగదారులకు మెరుగైన విద్యుత్ ను అందించడమే మన ప్రథమ కర్తవ్యం దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ ఉద్యోగ బాధ్యతలు చేపట్టాలని జిల్లా సూపరింటెండింగ్ ఇంజినీర్ కె.రాఘవేంద్రం పిలుపు నిచ్చారు. శుక్రవారం రూరల్ డివిజన్ అధికారులతో విద్యుత్ భవన్ లోని స్కాడా కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదలను అరికట్టాలని రైతులకు, వినియోగదారులకు విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహనా కల్పించాసిన బాధ్యత ప్రతి ఒక్క అధికారిపై ఉందన్నారు. అవగాహనా కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని తెలియజేశారు. చిన్న చిన్న తప్పిదాల వల్ల భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం వారు విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా పూర్తిస్థాయిలో అవగాహనా కల్పించాలని ఆదేశాలు ఇచ్చిందన్నారు. ట్రాన్స్‌ఫార్మర్



మాట్లాడుతున్నఎస్ఇ రాఘవేంద్ర

మెయింటనెన్స్ ఖచ్చితంగా చేయాలని, అలా చేయక అవి కాలిపోతే మరమ్మతులకు అయ్యే ఖర్చు సంస్థపై పెనుభారం పడుతుందని ఇది సంస్థ మనుగడకే కష్టమన్నారు. మెరుగైన విద్యుత్ సరఫరా లక్ష్యంగా ప్రతి ఉద్యోగి పనిచేయాలన్నారు. వినియోగదారునికి సంతృప్తి కర సేవలు అందిస్తేనే సంస్థ మనుగడ సాధిస్తుందన్నారు. విద్యుత్ అంతరాయల వల్ల సంస్థ కు చెడ్డపేరు వస్తుందన్నారు. అది మంచిది కాదని అంతరాయలు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి సెక్షన్ ఆఫీసర్ పై ఉంటుందన్నారు. విధుల్లో ఆలస్తం వహిస్తే అధికారులు,సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, పాటించని పక్షంలో సంబంధిత అధికారులు సిబ్బంది వినియోగదారునికి పరిహారం చెల్లించాల్సి ఉంటుందన్నారు. సబ్ స్టేషన్స్ ను తరచుగా అధికారులు తనిఖీ చేస్తు ఉండాలన్నారు. ఎక్కడైనా లో వోల్టేజ్ సమస్య ఉంటే వెంటనే గుర్తించి అదనపు ట్రాన్స్ఫార్మర్స్ కు ప్రతిపాదనలు పంపాలని అదేశించారు. స్ట్రీట్ లైట్స్ పగలు కూడా వెలుగుతున్నాయన్నారు. స్తంభాలపై క్రీపర్స్ అల్లుకుపోతున్నాయి - ఇవన్నీ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. సమావేశం లో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళీ,ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రూరల్స్ (ఇన్‌ఛార్జి) లక్ష్మీ నారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ టెక్నికల్ శేషాద్రి, బాల చంద్ర, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ ప్రభాకర్, రాము, సుబ్రహ్మణ్యం, సురేష్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ


ప్రజాశక్తి-నెల్లూరు: నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో విశాఖపట్టణంలో నిర్వహించనున్న సిఐటియు అఖిల భారత 18వ మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్ ఆవిష్కరణ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ విశాఖపట్నంలో నిర్వహించతలపెట్టిన అఖిల భారత మహాసభలకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో సిఐటియు ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు, అధ్యక్షులు టి.వి.వి ప్రసాద్, కోశాధికారి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, నగర కార్యదర్శి జి.నాగేశ్వ రరావు, రూరర్ కార్యదర్శి కె.పెంచలనరసయ్య, ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.రాజ, ఏఐటిఆర్‌డబ్ల్యూఎఫ్ జిల్లా కార్యదర్శి కె.సురేష్, సిఐటియు సెక్రటిరియేట్ సభ్యులు కె.అజయ్‌కుమార్, రెహనాబేగం, జి.వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు అల్లాడి గోపాల్, అంగన్‌వాడీ జిల్లా కార్యదర్శి సుజాతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఉలవపాడు: మండలంలోని బద్దిపూడి గ్రామంలో ఈ నెల23వ తేదీ ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు కె.వి.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కూనం వెంకట సుబ్బారెడ్డి 14వ వర్ధంతి పురస్కరించుకొని కుమారుడు కూనం.అనిల్ రెడ్డి వర్ధంతిసభ,ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పారిశ్రామికవేత్త కూనం. రాఘవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి.ప్రభాకర్ రెడ్డి, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి.నాగేశ్వరరావులు వర్ధంతి సభకు విచ్చేయు చున్నారు. ఈ సందర్భంగా బద్దిపూడి గ్రామంలో ఒంగోలు వెంకటరమణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించబడుతుందని తెలిపారు. మండలంలోని ప్రజలందరూ ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి.ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు అందరూ పాల్గొని రోగులను పరీక్షించి ఉచిత మందులు పంపిణీ చేస్తారని తెలిపారు.

విద్యార్థిని మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: మర్రిపాడు మండలం, కృష్ణాపురం గ్రామంలోని జవహర్ నవోదయ పాఠశాల, విద్యార్థిని మృతి సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని, సిపిఐ నాయకులు శుక్రవారం, కలెక్టర్ హిమాన్షు శుక్లాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు దామా అంకయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్ మాట్లాడారు. ఆ పాఠశాలలో చదువుతున్న 14 ఏళ్ల బాలిక హాస్టల్‌లో అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించిందని ఆరోపించారు. హాస్టల్లో ఉన్న బాలిక ఆత్మహత్య చేసుకున్నట్లు పలు వురు ఆరోపించిన, వాస్త వాలకు భిన్నంగా ఉన్నాయని తీవ్రస్థాయిలో ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. బాలిక



వినతిపత్రం సమర్పిస్తున్న సిపిఐ నాయకులు

మరణం పట్ల అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. విద్యాసంస్థ నిర్లక్ష్యమా, పర్యవేక్షణ లోపమా, మానసిక వేధింపుల వంటి తీవ్ర అనుమానాలను కలిగిస్తున్నాయన్నారు. అక్కడ చదువుతున్న పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. బాలిక మృతి పై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఇటువంటి మరణాలు జరగకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యామాల మధు, నాయకులు షన్వాజ్, ముక్తియార్, షాజహాన్, అహమద్, రియాజ్, మున్వర్ పాల్గొన్నారు.

జిల్లాలో పలువురు తహశీల్దార్లకు స్థాన చలనం

ప్రజాశక్తి-నెల్లూరు: జిల్లా ఉన్నతాధికారులు పలువురు తహశీల్దార్లను బదిలీ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. పి.వి.కృష్ణారెడ్డిని కలువాయి తహశీల్దార్‌గా, కందుకూరు లో సబ్‌కలెక్టర్ హోదాలో పనిచేస్తున్న ఎస్.సీతామహాలక్ష్మిని జలదంకి డిప్యూటీ తహశీల్దార్‌గా, చేజర్ల తహశీల్దార్‌గా పనిచేస్తున్న బి.మురళీని ఇందుకూరుపేట డిటిగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా పొదలకూరు ఎంఎల్ఎస్ పాయింట్‌కు డిటిగా పనిచేస్తున్న ఆర్.మస్తానయ్యను చేజర్ల డిటిగా, బుచ్చిరెడ్డిపాళెం సిఎస్ డిటిగా పనిచేస్తున్న జి.మల్లికార్జునను బుచ్చిరెడ్డిపాళెం డిటిగా, బుచ్చిరెడ్డిపాళెం డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేస్తున్న బి.బాగ్యలక్ష్మిని ఆత్మకూరు తహశీల్దార్‌గా, గుడ్లూరు డిటిగా పనిచేస్తున్న ఎస్. విజయభాస్కర్‌ను కందుకూరుకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



హాకీలో రాష్ట్రస్థాయికి ముగ్గురు విద్యార్థులు

ప్రజాశక్తి-కందుకూరు: మ్మడి ప్రకాశం జిల్లా 69వ అండర్-14 హాకీ టోర్నమెంట్‌లో కందుకూరు బాయ్స్ హైస్కూల్ విద్యార్థులు అత్యద్భుతమైన ప్రతిభను కనబరిచారు, పాఠశాల,జిల్లాకు గర్వకార ణంగా నిలిచారు. ఈ టోర్నమెంట్‌లో ఈ పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు జిల్లా జట్టుకు ఎంపికయ్యారు.ఎంపికైన ఈ క్రీడాకారులు త్వరలో తిరుపతి జిల్లాలోని చంద్రగిరిలో జరగనున్న 69వ స్కూల్ గేంస్ రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్‌లో పాల్గొం టారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఎం. నరసింహామూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ఛాంపియన్‌షిప్‌లోనూ పాల్గొని విజయం సాధించాలని, తద్వారా జిల్లాకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను అభినందిస్తూ ఆకాంక్షించారు.

అభినందన సభ

శుక్రవారం విద్యార్థులను అభినందించే కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులుఎం. నరసింహమూర్తి, ఇన్‌ఛార్జి ప్రధానో పాధ్యాయులు ఎం.రమణయ్య, స్టాఫ్ సెక్రటరీ చిత్తారు వెంకటేశ్వర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు ఉప్పుటూరి సుబ్రహ్మణ్యం, మెండా నరసింహ, ఇతర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొ న్నారు.

ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ ఇంద్రాణి

ప్రజాశక్తి-కందుకూరు: ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ ఇంద్రాణిని నియమిస్తూ ఉత్తర్వులు శుక్రవారం జారీ అయ్యాయి. ప్రస్తుతం డాక్టర్ శకుంతల సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అనారోగ్య కారణాలతో బాధ్యతల నుంచి తప్పిం చమని శకుంతల కోరినట్లు తెలిసింది. దాంతో డాక్టర్ ఇంద్రా ణిని అధికారులు సూపరి ంటెం డెంట్‌గా నియమించారు. గత ంలో డాక్టర్ ఇంద్రాణి సూప‌రిం టెండెంట్ గా బాధ్య తలు నిర్వహించారు.కందుకూరులో



చిన్న పిల్లల డాక్టర్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఇంద్రాణిని కోద్దినెలల క్రితం బదిలీ చేశారు.తిరిగి కందుకూరు బదిలీపై వచ్చారు. బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రజలకు మెరుగైన సేవలందుతాయని ఆశిద్దాం.

నేడు కందుకూరులో విద్యుత్ ఉండని ప్రాంతాలు

ప్రజాశక్తి-కందుకూరు: ఓవి రోడ్ లో లైన్ వర్క్ ఉన్నందువలన శనివారం ఉదయం 9:30 నుండి సాయంత్రం 04:30 నిమిషాల వరకు 11 కె.వి సి టీ ఆర్ ఐ ,11 కివి ఎంఆర్ఓ ఆఫీస్ ఫీడర్ నందు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడునని కందుకూరు టౌన్ అసిస్టెంట్ ఇంజనీర్ టివి నరసింహం ఎలిపారు. ఈ ఫీడర్ల పరిధిలో ఉన్నటువంటి కందుకూరు పట్టణం సంతోష్ నగర్, ఎమ్మార్వో ఆఫీస్ ఏరియా, కోటకట్ట వీధి,అన్నా క్యాంటీన్ ఏరియా, మోర్ సూపర్ మార్కెట్ ఏరియా, వాణి నగర్, రమణారెడ్డి పెట్రోల్ బంకు ఏరియా, వాసవి నగర్, ప్రకాశం కాలనీ,రెవెన్యూ కాలనీ, సి టి ఆర్ ఐ ప్రాంతలో విద్యుత్ సరఫరా ఉండదు.కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ వారికి సహకరించాలని కోరారు.

లింగసముద్రంలో ప్రజాదర్బార్

ప్రజాశక్తి-లింగసముద్రం: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. పెద్దసంఖ్యలో తరలొచ్చిన వివిధ గ్రామాల ప్రజలు, తమ సమస్యలను అర్జీల రూపంలో ఎంఎల్ఏకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మొత్తం 110 అర్జీలు రాగా, శాసనసభ్యుల ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, ప్రజల సమస్యలను సావధానంగా విన్నారు. చిన్న చిన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా అక్కడున్న అధికారులకు సూచనలు ఇచ్చారు. దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కార మార్గాలు చూపించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు న్యాయం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గం మొత్తం మీద, లింగసముద్రం మండలంలోనే రెవెన్యూ సమస్యలు అధికంగా కనిపిస్తున్నాయని తెలిపారు. ప్రజాదర్బార్ లో వాటి గురించి అర్జీలే ఎక్కువగా వచ్చాయని తెలిపారు. ఒకే స్థలాన్ని ఇద్దరు ముగ్గురికి పట్టా ఇచ్చారు. భూమి మీద ఒకరు ఉంటే, రికార్డుల్లో వేరొకరి పేరు కనిపిస్తోందన్నారు. గతంలో పని చేసిన రెవెన్యూ అధికారుల కారణంగానే ఈ సమస్యలు



వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

వచ్చాయన్నారు. గత వైసిపి ప్రభుత్వం నిర్వహించిన రీ సర్వే మొత్తం తప్పులు తడక హడావుడి సర్వే వల్లే అనేక కొత్త సమస్యలు పుట్టుకొచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పుడు ఆ తప్పులన్నీ సరి చేయాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందన్నారు. దరఖాస్తు దారులను పదేపదే ఆఫీసుల చుట్టూ తిప్పుకోకుండా, అధికారులు మానవతా దక్పథంతో వ్యవహరించాల న్నారు. కార్యక్రమంలో సబ్ డివిజన్ పోలీస్ అధికారి వి.బాల సుబ్రమణ్యం, తహశీల్దార్ కోటేశ్వ రరావు, ఎంపీడీఓ కె .శ్రీనివాసరావు, అన్ని శాఖల అధికారులు లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, లింగసముద్రం గ్రామ పార్టీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్, పార్టీ నాయకులు అడపా రంగయ్య,సోంపల్లి మనోహర్,పూరిమిట్ల మాల్యాద్రి అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

లో-వోల్టేజీ సమస్యకు చెక్

ప్రజాశక్తి-వలేటివారిపాలెం: నియోజకవర్గంలో విద్యుత్ సరఫరా వ్యవస్థను మెరుగుపరిచే దిశగా మరో కీలక అడుగు పడింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలు చేస్తున్న ఆర్‌డిఎస్ఎస్ పథకంలో భాగంగా, మండలంలోని పోకూరు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఇకపై నిరంతరాయంగా త్రీఫేజ్ విద్యుత్ సరఫరా అందనుంది. ఈ పథకాన్ని శుక్రవారం బడేవారిపాలెం గ్రామంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు లాంఛనంగా ప్రారంభించారు.గ్రామీణ ప్రాంతాల్లో తరచుగా తలెత్తే విద్యుత్ అంతరాయాలు, లో-వోల్టేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడమే లక్ష్యంగా ఈ పనులు జరుగుతున్నాయి. బడేవారిపాలెం ఫీడర్ పరిధిలోని గ్రామాల్లో ఈ పథకం ద్వారా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.విస్తరిస్తున్న విద్యుత్ వెలుగులు: ఇప్పటికే ఈ పథకం కింద మండలంలోని పోలినేని చెరువు, చుండి,



గరుకుపాలెం, వీరన్నపాలెం, కాకర్లపాలెం, మరియు కట్లమ్మపాలెం గ్రామాల్లో పనులు పూర్తయ్యాయి. ఈ గ్రామాలకు ప్రస్తుతం 24 గంటల పాటు నిరంతర త్రీఫేజ్ విద్యుత్ సరఫరా జరుగుతోంది. దీనివల్ల గృహావసరాలకే కాకుండా, వ్యవసాయ బోర్లకు కూడా నాణ్యమైన కరెంట్ అందుతుండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.మండలాల్లో ఈ విద్యుత్ అభివృద్ధి పనులు వేగవంతంగా జరిగేలా చొరవ చూపిస్తున్న ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ జిల్లా అధికారి కట్ట వెంకటేశ్వర్లుకు, పనులను పర్యవేక్షిస్తున్న ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు నాగేశ్వరరావు,వీరయ్యలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, బడేవారిపాలెం గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

కారుణ్య నియామకాలకు ఉత్తర్వులు

ప్రజాశక్తి-నెల్లూరు:

కారుణ్య నియామకం ద్వారా ముగ్గురికి ఉద్యోగావకాశాలు కల్పిస్తూ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఉత్తర్వులను అందిం చారు. శుక్రవారం కలెక్టర్ వారి చాంబర్‌లో ముగ్గురు మహిళలకు నియామక ఉత్తర్వులను కలెక్టర్ అందించారు. కె.సంధ్య అను మహిళను విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ గ్రేడ్-2గా , కె.సునీలను వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, , జి వనిత కు ఆఫీస్ సబార్డినేట్, ఆర్జెడి ఇంటర్మీడియట్ విద్య శాఖలో ఉద్యోగాలు కల్పిస్తూ నియామక ఉత్తర్వులు అందించారు. విధుల పట్ల అంకితభావంతో ఉద్యోగబ ాధ్యతలను నిర్వర్తించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డిఆర్ఒ విజయ్ కుమార్, కలెక్టరేట్ ఏఓ తుమ్మా విజయకుమార్ పాల్గొన్నారు.

సిఐ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : హత్యకు గురైన సిఐ వై.సతీష్ కుమార్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని శాలివాహన సంక్షేమ సంగం నాయకులు డిమాండ్ చేశారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలో ఆయన హత్యను నిరసిస్తూ శుక్రవారం శాలివాహన సంక్షేమ సంఘం నాయకుల ఆధ్వర్యంలో కొవ్వొత్తులర్యాలీ నిర్వహించారు. సిఐ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి వారి జీవనాధారం కోసం రూ.2 కోట్ల నగదును ప్రభుత్వం అందజేసి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో అధ్యక్షులు మాచవరం శ్రీనివాసులు, కార్యనిర్వహక అధ్యక్షులు ఆలూరు వెంకట శేషయ్య, ప్రధాన కార్యదర్శి ఆలూరు శ్రీనివాసులు, కోశాధికారి పెట్లూరు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



ఇండ్ల శీనయ్యకు ఆర్థికసాయం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం నాగుల వరం పంచాయతీ గిరిజన కాలనీకి చెందిన ఇండ్ల సీనయ్యకు ఇటీవల కాలుకు దెబ్బతగిలి ఇన్ఫెక్షన్ కావడంతో మెరుగైన వైద్యం కోసం నెల్లూరులోని నారాయణ హాస్పిటల్లో చేర్పించారని తెలుసుకున్న నాగులవరం టిడిపి మహిళా నాయకురాలు కంచర్ల మాధవి హాస్పట్లకు వెళ్లి పరామర్శించి వైద్య ఖర్చుల కోసం రూ.10వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కంచర్ల మాధవి మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అనే బాటలో తమ వంతు చిన్న ఆర్థిక సహాయాన్ని ఇండ్ల సీనయ్యకు అందించామని, హాస్పిటల్ డాక్టర్లతో మాట్లాడామని, మెరుగైన వైద్యం అందించాలని కోరినట్లు తెలిపారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో గత వారంరోజులుగా నిర్వహిస్తున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ముగిశాయి. ముగింపు కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో ఇన్‌ఛార్జి లైబ్రేరియన్ ఓ.శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు షేక్.ఫయాజుద్దీన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇన్‌ఛార్జి లైబ్రేరియన్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ వారం రోజుల పాటు గ్రంథాలయాల్లో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశామని, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారన్నారు. అనంతరం వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటిల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం గ్రంథాలయంలో చదువుకుని పోలీస్ కానిస్టేబుల్‌గా సెలక్ట్ అయిన ఎస్‌కె అల్తాఫ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి. సుధాకర్ రావు, ఎస్.కె.మహబూబ్ బాషా, పి.పెంచలయ్య, అన్వర్ షరీఫ్, పీఈటి సృజన, విద్యార్థులు పాల్గొన్నారు.

చేనేతలకు పరిహారం పంపిణీలో అన్యాయం

ప్రజాశక్తి-వింజమూరు : ఈ మధ్యకాలంలో సంభవించిన మొంథా తుపాన్‌లో ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికులకు ప్రభుత్వ పరిహార పంపిణీలో తమకు అన్యాయం జరిగిందని వింజమూరు బిసి కాలనీ చెందిన కార్మికులు తమ ఆవేదాన్ని వ్యక్తం చేశారు. వింజమూరు తహశీల్దార్ హమీద్ కలసి విన్నవించుకున్నారు. వింజమూరు పంచాయతీలో సుమారు 300 పైగా చేనేత కార్మికులు ఉన్నారని వారిలో రాజకీయ పలుకుబడి కలిగిన కొంతమందికి మాత్రమే ప్రభుత్వం ద్వారా పంపిణీ కార్యక్రమం సరుకులు అన్యాయాన్ని అన్ని అర్హతలు ఉన్నా కూడా సుమారు 70మంది చేనేత కార్మికులకు మొండి చేయి చూపించారని తమ ఆవేదాన్ని వ్యక్తం చేశారు. కావున తమరు దయవుంచి అందరినీ పరిశీలించి న్యాయం చేయాలని తహశీల్దార్ వారిని విన్నపంతో కోరారు. చేనేత కార్మికులు నాయకులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువుల వాడకంపై అవగాహన



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఆత్మకూరు, అనంత సాగరం, అనుమసముద్రంపేట మండలాల రైతులకు స్థానిక మార్కెట్ కమిటి కార్యాలయ ఆవరణలో మద్రాస్ ఫర్టిలైజర్స్, వ్యవసాయ శాఖ సంయుక్తంగా సమతుల ఎరువుల వాడకం, సేంద్రియ ఎరువుల వాడకంపై చిరుధాన్యాల సాగు, మేళా కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త యు.వీనిత ఆరోగ్యపరంగా, చిరు ధాన్యాలైన మొక్కజొన్న, సజ్జ, జొన్న, రాగులు, కొర్రలు, ప్రస్తుతం చాలా ప్రాముఖ్యతను సంతరించుకున్నాయని, అత్యధిక పోషకాలు కలిగిన ఈ ఆహార పంటల సాగుకు రైతులు మొగ్గుచూపాలని పిలుపునిచ్చారు. ఇన్‌ఛార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు ఈ శైలజాకుమారి రాష్ట్ర ప్రభుత్వం చిరు ధాన్యాల సాగును ప్రోత్సహిస్తుందని, రైతులు తక్కువ నీటి వనరులు ఉన్నప్పుడు లేదా వర్షాభావ సమయంలో చిరుధాన్యాల సాగును ప్రత్యామ్నయ పంటగా సాగు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి పి.చంద్రభాను, ఎఇలు కిషోర్, ఎం. సురేష్, రైతులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-కావలి : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నవంబర్ 25న ఉదయం 9 గంటలకు కావలి పట్టణంలోని ఎంఎస్ఆర్ డిగ్రీ కాలేజీలో జరిగే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కావలి ఎంఎల్‌ఎ కావ్య కృష్ణారెడ్డి నిరుద్యోగ యువతకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ మేళాలో 14 కంపెనీలు పాల్గొంటున్నాయని, 830 మందికి ఈ జాబ్‌మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. కావలి నియోజక వర్గంలోని నిరుద్యోగ యువత ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్‌ఎ కోరారు.



గణితం బోధించిన ఎంఇఒ

ప్రజాశక్తి-ఉదయగిరి : పదవ తరగతి విద్యార్థులకు గణిత పాఠాలను మండల విద్యాశాఖ అధికారి టి.శ్రీనివాసులు బోధించారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకట్రావుపల్లిలో వ్యక్తిగత కారణాలవల్ల మెడికల్ సెలవులో ఉన్న గణిత ఉపాధ్యాయులు బదులుగా విద్యార్థుల పరీక్ష సమయంలో గణితంలో ఇబ్బంది కలగకుండా ఎంఇఒ విద్యార్థులకు పాఠాలు బోధించారు. ...

పార్టీలో కలిసికట్టుగా ఉండాలి

ప్రజాశక్తి-కలిగిరి : ...

డీలర్లు పనివేళలు పాటించాలి

ప్రజాశక్తి-కొవ్వూరు : ...

అన్నదాతలపై చిన్నచూపు..

ప్రజాశక్తి-నెల్లూరు రూరల్ : ...

శుభ్రత పాటించండి..

ప్రజాశక్తి-బిట్రగుంట : ...

సోషలిజానిదే.. భవిష్యత్తు.. : సిపిఎం



మాట్లాడుతున్న ఎం.మోహన్‌రావు

ప్రజాశక్తి-కావలి

అమెరికా సామ్రాజ్యవాదం, దాని అధినాయకుడైన ట్రంప్ పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయాడని, అమెరికా ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతుందని, న్యూ యార్క్ నగర మేయర్‌గా ఓ సోషలిస్టు మందాని ఎన్నికవడం అందుకు నిదర్శనమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్ రావు పేర్కొన్నారు. శుక్రవారం కావలి పట్టణంలోని శివరామసుబ్బయ్య భవన్ (సిపిఎం కార్యాలయం)లో రష్యా అక్టోబర్ సోషలిస్టు విప్లవం, సోషలిజం విశిష్టత పై జరిగిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ప్రసంగించారు. రష్యాలో లెనిన్ నాయకత్వాన 1917అక్టోబర్ 25వ తేదీన కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి వచ్చిందని, భూమి పంపకం, పరిశ్రమల జాతీయ కరణ, అందరికీ ఉచిత చదువు, ఉచిత వైద్యం, గృహ నిర్మాణం కల్పించడం ద్వారా సోషలిస్టు సమాజ నిర్మాణం జరిగిందన్నారు. ఈ ఉత్సాహంతో ప్రపంచంలోని అనేక దేశాలలో కమ్యూనిస్టు పార్టీలు ఏర్పడ్డాయని, చైనా వియత్నం, కొరియా, క్యూబా, లావోస్ లాంటీ దేశాల్లో నేటికీ కమ్యూనిస్టు ప్రభుత్వాలు ఉన్నాయన్నారు. అనేక లాటిన్ అమెరికా దేశాలలో సోషలిస్టు వామపక్ష ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయన్నారు. భారతదేశం చుట్టూ ఉన్న శ్రీలంక, నేపాల్లలో కమ్యూనిస్టు పార్టీలు అధికారాన్ని చేపట్టాయని, దేశంలోని కేరళ, బెంగాల్, త్రిపుర రాష్ట్రాలలో సిపిఎం ప్రభుత్వాలు గతంలో అధికారంలో ఉన్నాయని, కేరళలో నేడు సిపిఎం ఆదర్శవంతమైన పాలన అందిస్తుందన్నారు. అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, ఇంగ్లాండ్ లాంటి పెట్టుబడిదారీ దేశాలు సంక్షోభంలో కూరుకు పోయాయన్నారు. అక్కడ కార్మికులు, కర్షకులు, ప్రజలు పోరాటాలు చేస్తున్నారని, అంతిమంగా సోషలిజానిదే భవిష్యత్తు అని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నికరంగా పోరాడుతున్నది కమ్యూనిస్టులేనని తెలియజేశారు. ఎస్.వెంకయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, సభ్యులు కృష్ణయ్య, మధు, కృష్ణ మోహన్, వెంకటేశ్వర్లు, బాబు, తదితరులున్నారు.

సిఐటియు పోరాట ఫలితమే ప్రమోషన్లు



మాట్లాడుతున్న రమాదేవి

ప్రజాశక్తి - ఉదయగిరి

ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో సిఐటియు పోరాట ఫలితమే మినీ అంగన్‌వాడీలకు మెయిన్ అంగన్‌వాడీలుగా ప్రమోషన్ వచ్చాయని సిఐటియు మినీ అంగన్‌వాడీల కార్యదర్శి రమాదేవి సిఐటియు నాయకులు జిల్లా అధికారులకు సిడిపిఒకు, కూటమి ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలో మినీ అంగన్‌వాడీగా ఉండే కార్యకర్తలకు ప్రమోషన్ ఇస్తూ ఉత్తరవలు విడుదల చేయడం సంతోషదాయక మన్నారు. 2024 వైఎస్ఆర్ గవర్నమెంట్‌లో 42 రోజులు పాటు నిరంతర పోరాటాలు ఎస్మా ఆంక్షలు, పోలీసుల నిర్బంధాలు తదితర ఫలితంగా ఈ కూటమి ప్రభుత్వంలో ప్రమోషన్‌లు కల్పించినందుకు అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే అంగన్‌వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రాజకీయ వేధింపులు లేకుండా కార్యకర్తలకు ఈ ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు గడ్డం నాగేశ్వరరావు, నాయబ్ రసూల్, రైతుసంఘం నాయకులు కాకు వెంకటయ్య, ప్రాంతీయ కార్యదర్శి కోడెర్ రమణయ్య, ఖాజావలీ పాల్గొన్నారు.

24న బ్లాక్ లెవెల్ క్రీడా పోటీలు

ప్రజాశక్తి విడవలూరు : మండల పరిధిలోని విడవలూరు డిగ్రీ కాలేజ్‌లో 24వ తేదీ బ్లాక్ లెవెల్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ నగేష్ కుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేరా యువభారత్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడల్లో ఆసక్తి గలవారు ఫోన్ 9652 975112 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

మానవత్వం చాటుకున్న 'డాక్టర్ ప్రణీత్'



సాయం చేస్తున్న డాక్టర్ ప్రణీత్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు శ్రీ వెంకటేశ్వర ప్రజా వైద్యశాల ఎమ్‌డి డాక్టర్ వింజం దొరసానమ్మ ఛారిటబుల్ ట్రస్టు అధినేత డాక్టర్ ప్రణీత్ మరోమారు తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు అరుంధతీయపాళెంకు చెందిన పేద కుటుంబమైన వెంకటయ్య గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండడంతో స్థానిక మాజీ వార్డు సభ్యులు తోడేటి మణి ద్వారా తెలుసుకున్న డాక్టర్ ప్రణీత్ స్పందించారు. ట్రస్టు తరపున రెండు నెలలకు సరిపడా మందులను వెంకటయ్య కుమారుడు జగదీష్‌కు ఆసుపత్రిలో శుక్రవారం అందచేశారు. ఇకపై ప్రతినెలా అవసరమైన వైద్యసాయం అందజేస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు డాక్టర్ కుమార్, తోడేటి అశోక్ తదితరులు ఉన్నారు.

మెడికల్ కాలేజీలను ప్రభుత్వం నిర్వహించాలి

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 17 మెడికల్ కాలేజీ లను పి పి పి. పద్ధతిలో ప్రయివేటు సంస్థలకు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం నగరంలో పిడిఎస్‌యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించే ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సునీల్ మాట్లాడుతూ. విద్యాశాఖ మంత్రి లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని జీఓ నెంబర్ 108 107.రద్దుచేసి. మెడికల్ కాలేజీ లను ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్‌కె షారుక్. సిటీ అధ్యక్ష కార్యదర్శులు. ఆశిర్, ఖాదర్ మస్తాన్, సభ్యులు. హర్ష మధు, పవన్, నవీన్, పాహిర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-నెల్లూరు : ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తామని కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఎంప్లాయిస్ గ్రీవెన్స్ డే ను కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలోని 22 మంది ఉద్యోగస్తులు వారివారి సమస్యలకు సంబంధించిన అర్జీలను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం. వెంకటేశ్వర్లుకు అందజేశారు. ప్రతి ఉద్యోగస్తునితో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వారితో ప్రత్యేకంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యోగస్తులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి మైనారిటీ నేత సద్దాం అరెస్ట్

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని కోడూరు పంచాయ తీకి చెందిన టీడీపీ మైనారిటీ సెల్ మాజీ అధ్యక్షులు మునా సద్దాం హుస్సేన్ ను శుక్రవారం పోలీసులు అరెస్ట్ చేశారు. సద్దాం హుసేన్ అరెస్ట్ వెనుక స్థానిక టీడీ పీకి చెందిన బీసీ నాయకుని హస్తం ఉన్నట్లు పలువురు అనుకుంటున్నారు. భూ వివాదంలో సర్వే కోసం సద్దాం హుసేన్ కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన నేప థ్యంలో ఈ అరెస్ట్ ఘటన చోటు చేసుకోవడం గమనార్హం.

వ్యవసాయం రైతుకు లాభసాటిగా ఉండాలి..

– ఎపి రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వ్యవసాయం మార్కెట్ ప్రాంగణంలో జరిగిన చిరుధాన్యాల అవగాహన కార్యక్రమంలో మద్రాస్ ఫర్టిలైజర్స్, వ్యవసాయ శాఖ సంయుక్తంగా సమతుల ఎరువుల వాడకం, సేంద్రీయ ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎపి రైతుసంఘం నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శులకు కృష్ణప్రసాద్ హాజరయ్యారు. ఆ సమావేశంలో వారి అభిప్రాయాలను వెల్లబుచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ క్షేత్రం 150ఎకరాల విస్తీర్ణంలో ఉంది. రకరకాల పంటల మీద పరిశోధనలు చేసేందుకు ప్రభుత్వం స్థాపించిన వ్యవసాయ క్షేత్రం ఏవైతే రైతులు సూచిస్తున్నారో నియమాల ప్రకారంగా ఆ సూచనల ప్రకారం వ్యవసాయ క్షేత్రంలో యూరియా తక్కువ వేసి అనవసరమైన పురుగుమందులు వాడకన తగ్గించి పంటలు గానీ పండిస్తే ప్రయోగాత్మకంగా రైతు ఖర్చులు ఫోను కూడా మిగిలే అవకాశం ఉంటుందా.. ఉండదా.. అనేది నాలుగు సంవత్సరాలు పాటు పరిశోధనలు చేసి ఆ ఫలితాలను రైతులకు గానీ తెలియపరిస్తే రైతులకు ప్రయోజన కరంగా తాము రైతుసంఘం తరపున భావిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో ఆంధ్రప్రదేశ్లో తగ్గిస్తామని రూ.700 కోట్లు తీసుకుని వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నెల్లూరు జిల్లాలో యూరియా కార్డుల పద్ధతిని ప్రవేశపెట్టారన్నారు. సర్వే నెంబరు వరి పంటకు మాత్రమే నమోదు చేసి ఒక ఎకరాకు మూడు కట్టలు మూడు విడతల పద్ధతిలో వచ్చే విధానం జిల్లాలో అమలవుతుందన్నారు. అందువల్ల యూరియా వాడకంపై అనుమానాలు వస్తున్నాయ న్నారు. కనుక ఏవైతే ప్రభుత్వం సూచిస్తుందో ఆ రకమైన సూచనలతోనే అన్ని జిల్లాల వ్యవసాయ క్షేత్రాలలో రకరకాల పంటలు పండించి లాభాలను వ్యవసాయం నష్టం కాదు, వ్యవసాయం లాభం, వ్యవసాయం అనుకూలమైన పద్ధతిలో ఉందని, నిరూపించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాన్ని దేనిని ఆయన అన్నారు. రైతు లేనిదే జీవనం అసాధ్యం అందుకే రైతులను అన్నివిధాల ఆదుకోవాలని ఎపి రైతుసంఘం ప్రభుత్వాన్ని కోరుతుందన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న హుస్సేనమ్మ


మలేరియా జిల్లా అధికారి తనిఖీ

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

జగదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారి ఇ.హుస్సేనమ్మ శుక్రవారం తనిఖీ చేశారు. డేవిస్‌పేట, జగదేవిపేట, ఇందుకూరుపేట ప్రాంతాల్లో పర్యటించిన ఆమె, జాతీయ కీటక జనిత వ్యాధులు అలాగే సీజనల్ వ్యాధుల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచడం, నిల్వ నీటిని తొలగించడం, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ప్రజలకు సూచించారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టల్స్‌లో విద్యార్థుల వ్యక్తిగత శుచితపై పూర్తి అవగాహన కల్పించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో సబ్‌యూనిట్ ఆఫీసర్ బి.సుధాకర్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు మాధవ, సుధాకర్, ఎఎన్ఎంలు కెరోలిన్, సుజాత, ఆశా వాలంటీర్లు సుజాత, అనూహ్య తదితరులున్నారు.

జోరు వానలోనే విధి నిర్వహణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మరమ్మతులు ఏర్పడడంతో పట్టణంలోని విద్యుత్ శాఖ సిబ్బంది మరమ్మతులు చేపడుతున్నారు. ఒకవైపు జోరుగా వర్షం కురుస్తూ ఉన్నా వర్షంలోనే తడుస్తూనే స్తంభంపై జారకుండా జాగ్రత్తలు పాటిస్తూ అతికష్టంపై విద్యుత్ పునరుద్ధరణకు శ్రమిస్తున్నారు. ఇటీవల దాదాపు 25 రోజులు కురిసిన వర్షాలకు కూడా నిరంతరం విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది ఎంతో శ్రమించారు. ఈ క్రమంలోని ఇద్దరు విద్యుత్ శాఖ సిబ్బందికి కూడా గాయాలయ్యాయి. ప్రజలకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకూడదని జిల్లా అధికారుల ఆదేశాలను పాటిస్తూ రాత్రి పగలు నిరంతరంగా విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది శ్రమిస్తున్నారు.

పుస్తక పఠనంతో సృజనాత్మకత

ప్రజాశక్తి-మర్రిపాడు : విద్యార్థి దశ నుంచి ప్రతిఒక్కరూ పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకుంటే వారిలోని సృజనాత్మకత, విలువలు మరింత పెరుగుతాయని ఎంఇఒ తిరుపతయ్య ఉద్ఘాటించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయ అధికారి నారాయణరావు ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయిని పి.పద్మలత అధ్యక్షతన నిర్వహించిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు, బహుమతి ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం వారోత్సవాల సందర్భంగా స్థానిక జెడ్పి హైస్కూల్, కెజిబివి విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ నెల్లూరు, శాఖా గ్రంథాలయం మర్రిపాడు తరపున ఎంఇఒలు తిరుపతయ్య, ధనలక్ష్మి, హెచ్ఎం పద్మలతలను శాలువాలతో సన్మానించారు.

రాష్ట్ర అథ్లెటిక్స్‌కు విద్యార్థినుల ఎంపిక

ప్రజాశక్తి-ఇందుకూరుపేట :



మండలంలోని నరసాపురం ఎం.వి. ఆర్.ఆర్. జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికై పాఠశాలకు, మండలానికి గౌరవం తెచ్చారు. 10వ తరగతి విద్యార్థిని పామాంజి జ్యోతి నెల్లూరులోని ఎ.సి. సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో 400 మీటర్ల పరుగులో ప్రథమ స్థానం, ట్రిపుల్ జంప్‌లో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి అర్హత పొందింది. అలాగే 9వ తరగతి విద్యార్థిని కంజింగారి పావని 200 మీటర్ల పరుగులో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర అథ్లెటిక్స్‌కు ఎంపికైంది. 23, 24 తేదీలలో వినుకొండ లయోలా పాఠశాలలో జరగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఈ ఇద్దరు ప్రతిభావంతులు పాల్గొనను న్నారని పాఠశాల వర్గాలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన సభలో ప్రధానోపాధ్యాయులు పి.నాగేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ ముజీర్, పాఠశాల అధ్యాపక సిబ్బంది విద్యార్థినులను అభినందిస్తూ రాష్ట్ర స్థాయిలోనూ విజయాలు సాధించాలని ఆశీర్వదించారు.

పలుచోట్ల గ్రీన్ అంబాసిడర్లకు శిక్షణ



కావలిలో..

ప్రజాశక్తి-కావలి : స్థానిక సుస్థిరాభివృద్ధి థీమ్ 5 క్లీన్ విలేజ్ – గ్రీన్ విలేజ్ కింద గ్రీన్ అంబాసిడర్లు, సిఆర్‌పిలకు కావలి మండలంలోని చలంచర్ల గ్రామ పంచాయతీలోని చెత్త నుండి సంపద తయారు కేంద్రం వద్ద శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కావలి ఎంపిడిఒ సిహెచ్ శ్రీదేవి, డిప్యూటీ ఎంపిడిఒ, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరు గ్రామపంచాయతీలో పని చేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు గ్రామపంచాయతీలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద శుక్రవారం ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుండి తడి చెత్త పొడి చెత్త నేరుగా సేకరించటం గ్రామాలను చూడచక్కని విధంగా రూపొందించడం సేకరించిన చెత్తను సరిగా నిర్వహించడం తడి చెత్తను సేంద్రియ ఎరువుగా మార్చడం, పొడి చెత్తను రీసైక్లింగ్ కోసం అమ్మడం మొదలు అంశాలపై వారికి క్షేత్రస్థాయిలో శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిడిఒ, డిప్యూటీ ఎంపిడిఒ, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని ఆమని చిరువెళ్ళ గ్రామ పంచాయతీలో థీమ్ 5 గ్రీన్ అంబాసిడర్, గ్రీన్‌గార్డ్ సిఆర్‌పిలకు ఎంపిడిఒ రామచంద్రయ్య శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సర్పంచ్ ఎన్.లక్ష్మమ్మ, పంచాయతీ సెక్రటరీ నరసింహులు సచివాలయం సిబ్బంది వార్డు సభ్యులు, అన్ని పంచాయతీల గ్రీన్ అంబాసిడర్స్ గ్రామ పొలిటికల్ లీడర్స్ మండల ఎంఆర్‌సి శివరామిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : మండలంలో క్లీన్ అండ్ గ్రీన్ గ్రామాలపై శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కొడవలూరు గ్రామపంచాయతీ సెంటర్‌లో తడి చెత్త పొడి చెత్త మీద పారిశుధ్య కార్మికులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటసుబ్బారావు మాట్లాడుతూ తడి, పొడి చెత్తలపై కార్మికులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ మహేశ్వరి, పంచాయతీల కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని వరిని పంచాయతీలో శానిటేషన్ సిబ్బందికి చెత్త నుంచి సంపద కార్యక్రమంపై ఎంపిడిఒ నగేష్ కుమారి శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులున్నారు.

గ్రావెల్ మాఫియాను అరికట్టండి..




ధర్నా నిర్వహిస్తున్న రుద్రకోట గ్రామస్తులు

ప్రజాశక్తి-కావలి : రుద్రకోటలో కావలి రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల గ్రావెల్ మాఫియాను అరికట్టాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి డిమాండ్ చేశారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ రుద్రకోటలో గురువారం రాత్రి సిజెఎఫ్ఎస్, డిఫారం భూముల్లో దళితులకు సంబంధించిన భూముల్లో అర్ధరాత్రి కావలికి చెందిన గ్రావెల్ మాఫియా వారు మూడు ట్రక్కులు, ఒక జెసిబితో తవ్వకాలు చేయడం ప్రారంభించారని తెలిపారు. గ్రామంలోని 350 ఎకరాల సిజెఎఫ్ఎస్ ... రియల్ ఎస్టేట్ భూములకు వేల ట్రక్కులు గ్రావెల్ తవ్వి సమకూర్చుకున్నారని తెలిపారు. కోట్లరూపాయిలు సంపాదించుకుంటున్నారని తెలిపారు. ఈ విధంగా గ్రావెల్ మాఫియా వారు రుద్రకోట గ్రామంపై పడిగతంలో కూడా దళితులను, గిరిజనులను భయ భ్రాంతులకు గురిచేసి గ్రావెల్ ట్రక్కుకు అడ్డం పడితే తొక్కిస్తామని పోలీస్‌స్టేషన్‌లో కొట్టిస్తామని బెదించారని తెలిపారు. ఇప్పుడు బెదిరింపులకు భయపడక దళితులు, పెద్దఎత్తున తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించినట్లు తెలిపారు. గ్రావెల్ మాఫియాకు సంబంధించి ట్రక్కులు, జెసిబి వారువస్తే అగ్నికి ఆహుతి అవుతాయని హెచ్చరించారు. తహశీల్దార్ శ్రావణ్‌కుమార్‌కు వినతి పత్రం ఇవ్వగా స్పందించి మాట్లాడుతూ భూముల్లో గ్రావెల్ తవ్వితే సహించం అని 350 ఎకరాలకు పట్టాలు, 1బి అడంగల్ త్వరలో ఇస్తున్నామని ఈ భూములు కాపాడుకోవాలని తమవంతు ...

వైసిపినేత సీతయ్య కన్నుమూత

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : ...



విపత్తు సంసిద్ధతపై అవగాహన

ప్రజాశక్తి-కావలి : ...

Notice Under Order -21, Rule -54 1(A) of C.P.C.

కందుకూరు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

E.P.No. 17 / 2023

O.S.No. 283 / 2020

మనుబోతు క్రిష్ణా రెడ్డి - D.H.R.

Vs

తిక్కవరపు సువర్ణల, వగైరా - J.D.Rs

...

// పై కోర్టు వారి ఆదేశానుసారం //

కె.రాజశేఖర రెడ్డి,

D.H.R తరఫు న్యాయవాది, కందుకూరు.

In The Court of The Principal Junior Civil Judge : Nellore.

O.S.No. 708 / 2024

Divi Srinivasulu - Plaintiff

Vs

Bondili Surya Narayana Singh - Defendant

Notice to Defendant

Bondili Surya Narayana Singh, S/o Chenchu Ram Singh, Resident of D.No. 2/5/35, Gamalla Street, Nawabpeta, Nellore City, SPSR Nellore District.

...

Y.Venkata Suresh, B.Sc., L.L.B.,

Advocate for Plaintiff, Nellore.

Cell: 85007 55798

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM- XII ADDLCHIEF JUDGE: C.C.C. AT: SECUNDERABAD

O.P. No. 594 of 2024

Between:

Mr. Sabbini Kalyan Kumar @ Kalyan Kumar S @ Kalyan Kumar ...Petitioner

And

Mr. Shankar M.K. & Others ...Respondents

To.

1.Mr.Shankar M.K S/o Kuber S. Aged about: Major, Occ: Business. R/o. H. No. 23-89, Pullukolluvari Street, Venkatagiri (Other), Venkatagiri. Nellore District, Andhra Pradesh - 524132.

Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No.1) for compensation of Rs.15,00,000/- and the same is posted for your appearance on 23-12-2025. You are advised to appear on **23-12-2025** at about **10.30** a.m. before the said Court At: Secunderabad

Date: 20-11-2025

K.S. JAYA BABU RAO

G.KRISHNA

Advocates

Counsel for Petitioner

OIT: #: 1-10-98/20, 2nd Floor, Near Vatsalya Guest House, Care Plus Clinic. Dwarakadas Colony. Begumpet, Hyderabad-16.

Cell: 9490132456

BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM- XII ADDLCHIEF JUDGE: C.C.C. AT: SECUNDERABAD

O.P. No. 590 of 2024

Between:

Mr. Sajja Lokesh Ajay Kumar @ Lokesh Sajja @ S. Lokesh @Saja Lokesh Ajay Kumar ...Petitioner

And

Mr. Shankar M.K. & Others ...Respondents1.

To.

Mr. Shankar M.K S/o Kuber S. Aged about: Major, Occ: Business, R/o. H. No. 23-89, Pullukolluvari Street, Venkatagiri (Other), Venkatagiri, Nellore District, Andhra Pradesh - 524132.

Please take notice that in the above matter the Petitioner had filed a case against you (Respondent No.1) for compensation of Rs.15.00.000/- and the same is posted for your appearance on 16-12-2025. You are advised to appear on **16-12-2025** at about **10.30** a.m. before the said Court At: Secunderabad

Date: 20-11-2025

K.S. JAYA BABU RAO

G.KRISHNA

Advocates

Counsel for Petitioner

OIT: #: 1-10-98/20, 2nd Floor, Near Vatsalya Guest House, Care Plus Clinic. Dwarakadas Colony. Begumpet, Hyderabad-16.

Cell: 9490132456